విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 24, ఫిబ్రవరి 2023

రైతు సమస్యల పరిష్కారమే ధ్యేయం

విశాలాంధ్ర -శింగనమల: మండల పరిధిలోని చిన్న జలాల్పురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు రైతు ఉద్యమ నేత ఎన్ వి నారాయణ వైకాపా రైతు సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను అధికారులు, నాయకుల దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. నాపై అభిమానంతో నా ఎంపికకు కృషిచేసిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి కి, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరుసాంబశివరెడ్డికి, శ్రీరామ్ రెడ్డికి నాయ కులకు, మిత్రులకు అభిమానులకు, ధన్యవాదాలు తెలియజేశారు.

అనారోగ్యంతో టీడీపీ నాయకురాలు మృతి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని గోవిందవాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు కట్టం బల్లి పెద్ద సుంకన్న తల్లి టిడిపి నాయకురాలు కటంబలి హనుమక్క (82) అనారోగ్యంతో గురు వారం ఉదయం మృతి చెందింది. మండల తెలుగుదేశం పార్టీ నాయ కులు కొత్తపల్లి తిమ్మరాజు, కొత్తపల్లి మహేంద్ర, కుమ్మరి మల్లి కార్జున, ఎస్ జి వన్నూరు స్వామి, దర్గా హెూన్నూర్ కేశప్ప, హను మంతు రెడ్డి తదితరులు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తెలుగుదేశం పార్టీ మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

జిల్లా అధ్యక్షుడి ఎన్నిక

విశాలాంధ్ర-ఉరవకొండ: వైసీపీ పంచాయితీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడుగా ఉరవకొండ పట్టణానికి చెందిన మీసుగా బసవరాజు ను నియమించడంతో వైస్సార్సీపీ నాయకులు, అభిమానులు ఆయనకు అభినందనలు తెలియజేశారు. గురువారం ఉరవకొం డలో ఆయనను సన్మానించారు. భవిష్యత్తులో ఆయన ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారితో కలిసి ఆయన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వార్డు సభ్యుడు నిరంజన్ గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీం,వైస్సార్సీపీ నాయకులు ఆటో సీనా, అన్వర్, లెనిన్, రియాజ్, ఎమ్మెల్ఓ ఓబులేసు, షాహెబుద్దీన్, పంచాయతీ సర్వేయర్ సాగర్, మెకానిక్ ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం కాపర్లపల్లి గ్రామ శివారులలో 11 కెవి లైన్ పై బిగించిన ట్రాన్స్ఫార్మర్ వద్ద మరమ్మతులు చేస్తుండగా ప్రయివేటు లైన్మెన్ (దినకూలి) గొల్ల నల్లప్ప (35) షాక్ తో దుర్మరణం పాలయ్యాడు. గురువారం మధ్యాహ్నం కాపర్లపల్లి లో ఓ రైతు తన తోటలో పనులు చేయించడానికి ప్రయివేటు వ్యక్తులను నియమించుకున్నాడు. సబ్ స్టేషన్ లో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా. కాపర్లపల్లి సమీపంలో అనధికారికంగా ఏబీ స్విచ్ ఓపెన్ చేసి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. కరెంటు స్తంభం పై పని ముగించుకొని కిందకు దిగుతుండగా మరో వ్యక్తి ఏబీ స్విచ్ ఆన్ చేయడంతో నల్లప్ప ప్రమాదానికి గురయ్యాడు. దీంతో నల్లప్ప కరెంటు స్తంభం పైనే వేలాడుతూ ప్రాణాలు వదిలారు. విద్యుత్, పోలీసు సిబ్బంది గ్రామానికి చేరుకుని సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యంతోనే తమ గ్రామ దినకూలి నల్లప్ప మృతి చెందాడని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు అక్కులప్ప ఆధ్వర్యంలో పొలంలోనే నిరసన తెలియజేశారు. ఎమ్మార్వో, ఆర్డీవో విద్యుత్ శాఖ అధికారులు సంఘటన స్థలానికి వచ్చి మృతి చెందిన నల్లప్ప కుటుంబానికి ఆర్థిక భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పేదలకు వరం ఫ్యామిలీ డాక్టర్

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: పేదలకు ఓ వరంలా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం పనిచేస్తుందని వైద్యాధికారి గీత భార్గవి అన్నారు. గురువారం కొలగణహల్లీ గ్రామంలో డాక్టర్ గీత భార్గవి ఆధ్వర్యంలో ఫ్యామిలీ పిజిసియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ ప్రధాన లక్ష్యంగా, ఏ తల్లి జన్మనిస్థూ మరణించ కూడదు, ఏ బిడ్డ జన్మిస్తూ మరనించకూడదు, అన్న నినాదం తో గర్భవతులకు రక్త పరీక్షలు, బిపి, సుగర్ పరీక్షలు చేసి మందులు ఇవ్వటం జరిగింది. ఆరోగ్య కార్యకర్త వెంకట రమణ, ఎంఎల్హెచ్పి బాలాజీ, ఏఎన్ఎం నాగరత్నమ్మ, ఆశ గిరిజ పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత

విశాలాంధ్ర-ఉరవకొండ: సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో బడుగు, బలహీన మైనార్టీ వర్గాలకు, పెద్దపీట వేయడం ద్వారా ఆ వర్గాల అభివృద్ధికి పాటుపడుతున్నాడని అధిక శాతం వెనకబడిన వర్గాలను శాసన మండలికి ఎంపిక చేసి సామాజిక, రాజకీయ విప్లవానికి నాంది పలికారని ఉరవకొండ వైస్సార్సీపీ ప్రజాప్రతి నిధులు, నేతలు అన్నారు. గురువారం ఉరవకొండ లో ఎంపీపీ చందా చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, సర్పంచ్ లలిత, ఆమిద్యాల పిఏసీఎస్ చైర్మన్ తేజోనాథ్,రాష్ట్ర డైరెక్టర్లు గోవిందు, జోగి వెంకటేష్, టౌన్ బ్యాంక్ అధ్యక్షులు సాదు కుల్లాయి స్వామి,జిల్లా వక్ఫ్ బోర్డు మెంబర్ మీరం బాషా, పార్టీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు తదితరులు విలేకరులతో మాట్లాడుతూ శాసనమండలిలో 18 ఎమ్మెల్సీ స్థానాలకు గాను 14 స్థానాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కేటాయించి 68 శాతం పదవులు ఇచ్చారని అలాగే రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విదంగా 70 శాతం మంత్రి పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే కేటాయించి సామాజిక విప్లవానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ నాంది పలికారన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మృత్యుంజ హెూమం నిలుపుదలపై విద్యార్థి సంఘాల హర్షం

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: ఏస్కేయూలో మృత్యుంజయ హెూమం నిర్వహిస్తున్నాం చందాలివ్వండంటూ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్లు విడుదల చేసిన సర్కులర్ పై విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. దీంతో ఎస్కేయూ పాలకవర్గం ఎట్టకేలకు మృత్యుంజయ హెూమం రద్దు చేస్తున్నట్లు గురువారం మారో సర్కులర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ ,ఎస్ఎఫ్ఐ ఎన్ఎస్యువై,ఎఐవైఎఫ్,బిసి ఎస్ సీ ఎస్టి మైనారిటీ విద్యార్థి సమైక్య నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీలో మృత్యుంజయ హెూమాన్ని నిలుపుదల చేయడంపై పాలకవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. యూనివర్సిటీలో కులమతాల కతీతంగా అన్ని వర్గాల విద్యార్థులకు చేయూత నందించాలని కోరారు. విశ్వవిద్యాలయంలో మూఢనమ్మకాలకు తావు లేకుండా జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందన్నారు.భవిషత్ లో మృత్యుంజయ హెూమం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే విద్యార్థి సంఘాలుగా చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుల్లాయ్ స్వామి,చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, యన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి యనమల సరేష్,బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ధనుంజయ, ఏఐఎస్ఎఫ్ నగర కార్యనిర్వాహక కార్యదర్శి ఉమా మహేష్, నాయకుడు పవన్ తదితరులు పాల్గొన్నారు.

సాధికార సారధులే పార్టీ సారధులు కావాలి

- ప్రతి 30కుటుంబాల బాధ్యత వారిదే
- నకిలీ ఓట్లు ఏరి పారేసే విధంగా చొరవ తీసుకోవాలి
- పార్టీలో చేరికలపై దృష్టి సారించండి
- పేరూరు పంచాయతీ నాయకులకు మాజీ మంత్రి పరిటాల సునీత సూచన
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేయాలి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: ప్రతి 30 కుటుంబాలకు పార్టీ తరుపున ఒక కుటుంబ సాధికార సారధిని నియమించాలని పార్టీ ఆదేశించిందని.. ఆ దిశగా నాయకులు దృష్టి సారించాలని మాజీ మంత్రి పరిటాల సునీత సూచించారు. రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పేరూరు పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులతో పరిటాల సునీత సమావేశమయ్యారు. తన స్వగృహంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పార్టీ కీలక నాయకులు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కుటుంబ సాధికార సారధులను నియమిస్తున్నట్టు చెప్పారు. పార్టీ కోసం గట్టిగా పనిచేసే వారిని కుటుంబ సాధికార సారధులుగా నియమించాలని సునీత సూచించారు. ఇందులో మహిళలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఇందుకోసం బూత్ కన్వీనర్లు, స్థానిక నాయకులు హౌస్ మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఆధార్ కార్డు - ఓటర్ కార్డుతో అనుసంధానం పూర్తి చేయడం గురించి దృష్టి సారించాలన్నారు. ఇది వాలంటీర్ల ద్వారా చేస్తే ఒప్పుకోవద్దన్నారు. మరోవైపు పోలింగ్ బూతుల పరిధిలో కొత్త ఓటర్లను చేర్పించడం మరియు కొన్ని కుటుంబాలలో నమోదు కాని ఓట్లను గుర్తించి నమోదు చేయించాల్సిన బాధ్యత మనమే తీసుకోవాలన్నారు. పార్టీ బలోపేతానికి నాయకులంతా విబేధాలు, చిన్న చిన్న ఇబ్బందులు పక్కన పెట్టి సమన్వయంతో పని చేయాలని సూచించారు. పంచాయతీ పరిధిలో పార్టీ కార్యక్రమాలు చురుగ్గా నిర్వహించాలన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులు చేస్తున్న దౌర్జన్యాలను, అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అలాగే నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్న విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాల్సిన అవసరం ఉందని సునీత అభిప్రాయపడ్డారు. జాకీ పరిశ్రమ ఎందుకు వెనక్కు వెళ్లిపోయింది.. మట్టి మాఫియా, రియల్ ఎస్టేట్ లో బెదిరింపులు, ఇళ్ల నిర్మాణాల్లో అక్రమాల గురించి ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలన్నారు. అలాగే రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్, స్ప్రింకర్లు, డ్రిప్ పరికరాలు ఇవ్వని అంశాన్ని గ్రామాల్లో వివరించాలని సూచించారు. కార్యకర్తలు నాయకులు సమన్వయంతో పార్టీ కార్యక్రమాలను నిర్వహించాలని పరిటాల సునీత సూచించారు. మరోవైపు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి పంచాయతీలో డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులచే ఓటు వేయించాలన్నారు. రాంగోపాల్ రెడ్డి పులివెందులలో పార్టీ కోసం ఎంతో చేశారని.. ఈ ఎన్నికల్లో వైసీపీని ఓడించి ఆ పార్టీకి గుణపాఠం చెప్పాలని సునీత పిలుపునిచ్చారు.

చిరు వ్యాపారులకు వడ్డీ లేని రుణాలు..

విశాలాంధ్ర-కనేకల్లు: వైయస్సార్ క్రాంతి పతం సిబ్బంది బ్యాంకుల ద్వారా జగనన్న తోడు ఏడో విడత రుణాల మంజూరు చేయిస్తున్నారు. కనేకల్ మండలంలో వివిధ గ్రామాలలో చిరు వ్యాపారులు అందరికీ జగనన్న తోడు ఏడో విడత రుణాలు మంజూరు. ప్రభుత్వం చేపట్టిన చిరు వ్యాపారులకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని, ప్రభుత్వము బ్యాంకులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా కనేకల్ మండలంలో నాలుగు బ్యాంకులకు 496 టార్గెట్లు ఉన్నాయి. దీనికి ఏపిఎం, సీసీలు ,ఆనిమేటర్ల లాగిన్ లో బయో మెట్రిక్ వేయించడం జరిగింది. ఈ బయోమెట్రిక్ వేయించిన సభ్యులకు బ్యాంక్ డాక్యుమెంటేషన్ చేసిన తర్వాత రుణాలు మంజూరు చేస్తారు. ఈ రుణాలతో చిరు వ్యాపారస్తులు తమ తమ వ్యాపార కార్యక్రమాలను చేసుకుంటూ తిరిగి నెల నెల వెయ్యి రూపాయల ప్రకారము బ్యాంకులకు కంతులుచెల్లిస్తారు. దీనికి సంబంధించిన వడ్డీ ప్రభుత్వమే భరిస్తుంది అని తెలియజేశారు. ప్రతి చిరు వ్యాపారులందరూ ఏడో విడత జగనన్న తోడు రుణాలను ఉపయోగించుకోవాలని కనేకల్ మండలం ఏపీఎం తెలియజేయడం జరిగింది.

చాకలి మోహన్ కుటుంబానికి చేయుత

విశాలాంధ్ర -శింగనమల: ఇటీవల నార్పల మండలం నాయన పల్లి గ్రామంలో వెల్డింగ్ పని చేస్తుండగా విద్యుత్ షాక్ తో మృతి చెందినశింగనమల మండల కేంద్రంలోని చాకలి మోహన్ కుటుంబాన్ని గురువారం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాతృమూర్తి జొన్నలగడ్డ నిర్మలాదేవి పరామర్శించారు. మోహన్ భార్య వెంకటలక్ష్మితో సంఘటన వివరాలు తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, నీకు నిపిల్లలకు అండగా మేమంతా ఉంటామన్నారు. ఈ సందర్భంగా మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. అంతేకాకుండా ప్రభుత్వ గృహం మంజూరు చేయిస్తామని, ప్రమాద బీమా త్వరగా వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగ మునెమ్మ ,వైసీపీ మండల కన్వీనర్ పట్నం నగేష్, సింగనమల ఎంపీటీసీ 2 ఉమా, వైసీపీ నేతలు ఉల్లికల్లు చెన్నమ్మ, శకుంతలమ్మ, డాక్టర్ శివ శంకర్ రెడ్డి, జె ఎస్ సి మండల కన్వీనర్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

పోతుల నాగరాజును గెలిపించండి

విశాలాంధ్ర - బనగానపల్లి : పీడీఎఫ్ బలపరుస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించాలని బీసీ సంఘం నాయకులు పాండురంగ యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం కన్వీనర్ మద్దయ్య యాదవులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో కార్యాలయాల్లో ప్రైవేట్ పాఠశాలలు ప్రైవేట్ కార్యాలయాల్లో బిసి సంఘం యాదవ సంఘం, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజాసంఘాలు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు కార్మిక సంఘాలు బలపరుస్తున్న పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. శాసన మండలిలో ప్రజా సమస్యలపై పోరాడే పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. యాదవ సంఘం మండల అధ్యక్షులు ఎర్రగుడి గణ మద్దిలేటి యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి రాళ్ల కొత్తూరు శంకర్ యాదవ్ ,నాయకులు పిల్లి నాగయ్య యాదవ్, సాదుకొట్టం మహేష్ యాదవ్ ,దాట్ల జానకిరామ్ యాదవ్ గంగినేని సుధాకర్ యాదవ్, లింగాల కుమార స్వామి, శ్రీరాములు యాదవ్, వెంకటసుబ్బయ్య, నాగరాజు, గురు శేఖర్, బాల ఆంజనేయులు, బీసీ సంఘం ,యాదవ సంఘల నాయకులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు నాయ్యం చేయాలి

విశాలాంధ్ర-అనంతపురం క్లాక్ టవర్: రిపోటర్ రాజు రాష్ట్ర ప్రజా సమాచార అధికారి, నెల్లూరు కలెక్టరేట్ దృష్టికి, ఎన్ఏఎల్ఎస్ఏకి చేసిన నా ప్రాతినిధ్యాలతో సంతృప్తి చెందిన తర్వాత ఏపీ హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ద్వారా నియమించబడిన మా న్యాయవాది ద్వారా అవసరమైన కింది సమాచారాన్ని నాకు అందించమని అభ్యర్థిస్తూ తదుపరి రిమైండర్లను ఆహ్వానిస్తున్నాము. మరియు ఎపిఎస్ఎల్ఎస్ఎ, అప్పటి ఎండీ ఆప్కోతో కన్నెర్ర చేసి ఇతరులకు అక్రమంగా కట్టబెట్టిన 6.90 ఎకరాల ఆప్కో భూమిని దక్కించుకోవడం కోసం ఏపీలోని లక్షలాది మంది చేనేత కార్మికులకు న్యాయం చేయాలని కోరుతూ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయనున్నారు. అప్కో న్యాయస్థానాన్ని ఆశ్రయించకుండా మౌనం వహించాలి, హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ నియమించిన న్యాయవాది ఉపాధి మరియు జీవనోపాధి కల్పించడానికి భూమిని ఆప్కోకు పునరుద్ధరించాలని, లక్షలాది మంది చేనేత కార్మికుల తరపున రిట్ పిటిషన్ దాఖలు చేయాలి, ప్రజా సమాచార అధికారి ఆర్టిఐ చట్టం, నెల్లూరు కలెక్టరేట్, ఆర్టిఐ చట్టం, ఏపీ హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ మరియు ఛైర్మన్, హైకోర్టు న్యాయ సేవల కమిటీచే నియమించబడిన న్యాయవాదిని గౌరవిస్తూ నేను చెప్పిన సమాచారాన్ని వెంటనే పంపేలా ఏర్పాటు చేయవలసిందిగా నేను మరోసారి అభ్యర్థిస్తున్నాను. కలెక్టర్ నెల్లూరి అక్రమంగా కేటాయించిన ఆప్కో భూమిని కాపాడాలని రిట్ పిటిషన్ దాఖలు చేసేందుకు కమిటీ అప్కో అధ్యక్షుడు ఏవి రమణ, ఆర్టిడి డి యం ఓ అప్కో జనరల్ సెక్రటరీ బి. రాధాకృష్ణయ్య, మాజీ ఎమ్మెల్సీ కాపీలు సమర్పించబడ్డాయి. సమాచారం కోసం చైర్మన్ హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ మరియు రిట్ పిటిషన్ను దాఖలు చేయడానికి నేను కోరిన సమాచారాన్ని భద్రపరచమని న్యాయవాదికి సూచించండి. ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సమాచారం మరియు అవసరమైన చర్య కోసం కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ నెల్లూరు ఈ విషయంలో మరింత ముందుకు సాగడానికి నేను చెప్పిన సమాచారాన్ని వెంటనే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను అని వాపోయారు.

ఎమ్మెల్సీ అభ్యర్థుల తరుపున సీపీఐ ప్రచారం

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్: గుమ్మఘట్ట మండలంలోని చెరువు దొడ్డి, కొత్తపల్లి, గొల్లపల్లి, కర్రీ సూరయ్య గారి దొడ్డి, తాళ్లకెర తదితర గ్రామాల్లో ఉన్న స్కూల్లలో ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. నాగార్జున గురువారం సిపిఐ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ గెలుపే ధ్యేయంగా కృషిచేయాలన్నారు. నిబద్ధతగా పనిచేసే వారికి పట్టం కట్టాలని, అంకితభావంతో చిత్తశుద్ధి కలిగి నిరంతరం సమస్యల పరిష్కారానికి పోరాడుతున్నటువంటి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కత్తి నరసింహారెడ్డి చాలా మనసున్న వ్యక్తిఅని, శాసనమండలిలో తన గళంతో సమస్యల పరిష్కారం కొరకు పోరాటం చేసే మనసున్న వ్యక్తి ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తిరసింహారెడ్డి అన్నారు. కార్యక్రమంలో సిపిఐ, ఏఐటియూసి, ఏపి రైతుసంఘం నాయకులు నరసింహులు, నిరంజన్ రెడ్డి, తిప్పేస్వామి, హనుమంతు, ఆంజనేయులు, ఏఐఎస్ఎఫ్ నవనీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని విమర్శించే స్థాయి లేదు

విశాలాంధ్ర-రాయదుర్గంటౌన్: మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుని విమర్శించే స్థాయి వైసీపీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బోజ రాజ్ నాయక్ కు లేదని జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు మల్లి తీవ్రంగా మండిపడ్డారు. గురువారం ఉదయం స్థానిక టీడీపీ కార్యాలయంలో మాట్లాడారు. 2014 ఎన్నికల్లో ఓటమితో ఉనికిని కోల్పోయిన మీ నాయకుడు కాపు రామచంద్రారెడ్డి నాలుగేళ్లు బళ్లారికి మకాం మార్చింది వాస్తవం కాదా అంటూ నిలదీశారు. ఎస్సి సెల్ నాయకులు బిటిపి అంజి, ఆటో మల్లేషి, దేవిరెడ్డి పల్లి రమేష్, పైతోట సిద్దన్న, జిల్లా బిసి సెల్ కార్యదర్శి భజంత్రీ కృష్ణ, నియోజకవర్గ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి సత్తి, జిల్లా మైనార్టీ సెల్ గఫుర్, ప్రహ్లాద తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల కాపరులను ఆదుకోండి

విశాలాంధ్ర-ఉరవకొండ: నియోజకవర్గంలోని కలగల్ల గ్రామానికి చెందిన ప్రభాకర్, రామాంజి, ఆదెప్ప తదితర గొర్రెల కాపరులకు సంబంధించి 30 గొర్రెలు బుధవారం రాత్రి మూర్చ వ్యాధితో మృతిచెందయని వారికి ఆర్థిక సహాయం చేసే ఆదుకోవాలని ఎమ్మెల్సీ శివరామిరెడ్డి గురువారం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ కేతన గార్గ్ కు విజ్ఞప్తి చేశారు. భీమాకూడా సకాలంలో చేయకపోవడముతో వారు మరింతగా నష్టపోయారని వారిని ఆర్థికంగా ఆదుకోవాలని తెలిపారు. స్పందించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నివేదికలు అందగానే తప్పకుండా ఆర్థికసహాయము అందిస్తామని తెలిపారు. అలాగే సంబందిత వ్యాధిని నివారించడానికి తగిన చర్యలు తీసుకొంటామని వారు తెలియజేశారు. నష్టపోయిన గొర్రెకాపరులకు శివరామిరెడ్డి తనవంతు ఆర్థిక సహాయాన్ని అందించారు. నష్టపోయిన గొర్రెల కాపరులు ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శింగనమల: అనంతపురం పార్లమెంట్ బిసి సెల్ అధికార ప్రతినిధి బండి పరుశురాం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు. తనక్యాంప్ కార్యాలయంలో గురువారం పుట్టినరోజు సందర్భంగా అనంతపురం పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి బండిపరశురాం తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో దాసరి గంగాధర్, మాజీ ఎంపీటీసీ కూళ్ళాయప్ప, యం.ఆదినారాయణ, బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, మైనార్టీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి మహ్మద్ గౌస్, రంగస్వామి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: కడప- అనంతపురం- కర్నూలు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండ ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమించబడిన ఎన్నికల పరిశీలకులు డా.పోలా భాస్కర్,ఐఏఎస్ గురువారం జిల్లాలో పర్యటించి ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా స్థానిక కలెక్టరేట్ కు చేరుకున్న ఎన్నికల పరిశీలకులు డా.పోలా భాస్కర్ కు రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ కేతన్ గార్గ్, ఐఏఎస్ పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కడప- అనంతపురం- కర్నూలు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల నిర్వహణకు సంబందించిన ఏర్పాట్లను ఎన్నికల పరిశీలకులు డా.పోలా భాస్కర్ కు వివరించారు. అనంతరం ఎన్నికల పరిశీలకులు బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్, అనంతపురం ఆర్డిఓ మధుసూదన్, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.అనంతరం రాప్తాడు మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.

పేదలకు అండగా దండు శీను

విశాలాంధ్ర-శింగనమల: మండల వ్యాప్తంగా ప్రతి పేద కుటుంబ వివాహానికి పదివేల రూపాయిలు ఆర్థిక సహాయం అందిస్తూ ప్రస్తుత కాలంలో ఆకాశాన్నింటిన నిత్యవసర వస్తువుల ధరలతో సామాన్య పేదవాడు పెళ్లి చేయలేని స్థితిలో ఉన్నవారికి నేనున్నా మీకు అండగా అంటూ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పేదోళ్ల పెళ్లిళ్లకుఅండగా పదివేల రూపాయలు అందిస్తూ అందరి ఆదరాభిమానాలను పొందుతున్నాడు. గురువారం మండల పరిధిలోని గురుగుంట్ల గ్రామంలో నివాసం ఉంటున్న వరికూటి ఎస్తేరమ్మవరికూటి ఫాస్టర్ మెషేకు మారుడు రాజు వివాహనికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ధైవ యత్నం, రత్నమయ్య, శివ, తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో ఉపాధ్యాయులు సిలబస్ పూర్తి చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ప్రతి ప్రభుత్వ పాఠశాలలో సకాలంలో సిలబస్ను ఉపాధ్యాయులందరూ విధిగా పూర్తిచేసి, మంచి ఉత్తీర్ణత శాతానికి కృషి చేయాలని ఎంఈఓ సుధాకర్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల పరిధిలోని నిమ్మలకుంట ఎంపీపీ ఎస్ స్కూలు, పోతుల నాగేపల్లి స్కూలు ఏపీ మోడల్ స్కూల్ ను వారు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తురుత విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికను వారు పరిశీలించారు. తొలుత విద్యార్థుల యొక్క వర్క్ బుక్స్, మాం ను పరిశీలించడం జరిగింది. తరగతి గదిలోకి వెళ్లి సిలబస్ విషయాన్ని విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. తదుపరి పాఠ్యాంశాలకు సంబంధించినటువంటి వాటిలో కొన్ని ప్రశ్నలు విద్యార్థులకు వేశారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులతో వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక ప్రణాళిక ప్రకారం చదువును నిర్ణయించుకోవాలని, కేవలం పాస్ కావడానికి కాకుండా మంచి ఉత్తీర్ణతతో రావడానికి ప్రయత్నం చేయాలన్నరు. పరీక్షలు సమీపంలో ఉన్నందున ఆటలకు స్వస్తి చెప్పి, చదువుపై ధ్యాస ఉంచాలని, అదేవిధంగా ఆరోగ్యం పట్ల కూడా జాగ్రత్తలను పాటించాలని వారు తెలిపారు. నిబంధనల మేరకు అన్ని సదుపాయాలు విద్యార్థులకు అందించాలని ప్రిన్సిపాల్, హెచ్ఎం లను వారు ఆదేశించారు. అదేవిధంగా స్కూల్ అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం పాఠశాల నిర్వహణ చేస్తూ, అనుకున్న ప్రకారం సిలబస్ పూర్తి చేసేలా హెడ్మాస్టర్ యొక్క పర్యవేక్షణ తప్పనిసరి అని వారు తెలిపారు. ఆయా పాఠశాలల హెడ్మాస్టర్లు, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

అప్పర్ భద్ర ప్రాజెక్టును వ్యతిరికిద్దాం...నికర జలాలను కాపాడుకుందాం

విశాలాంధ్ర-పెనుకొండ: స్థానిక తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత చేతులు మీదుగా రాయలసీమ స్టీరింగ్ కమిటీ నాయకులు అప్పర్ భద్ర ప్రాజెక్ట్ ను వ్యతిరేకిస్తూ కరపత్రాలు విడుదల చేయటం జరిగింది. ఈసందర్భంగా తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత, ఐటిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి మంజునాథ్ మరియు రాయలసీమ స్టీరింగ్ కమిటీ నాయకులు సీమకృష్ణ, రవింద్ర నాయక్, నాగభూషన్, సంతోష్ మాట్లాడుతూ నికర జలాల పరిరక్షణకు కలిసి వచ్చే ప్రజా సంఘాల,ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో తుంగభద్ర పై ఆధారపడి కొనసాగుతున్న హెచ్ ఎల్ సి,ఎల్ ఎల్ సి, ఆర్డిఎస్, కే.సి కాలువల "నికర జలాల పరిరక్షణ ఈనెల 25 న పాదయాత్ర రాజోలి బండ నుంచి రిక్రియేషన్ క్లబ్ గ్రౌండ్ ఆదోని వరకు రాయలసీమ స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాదయాత్రతో రిక్రియేషన్ మైదానంలో రాయలసీమ ప్రజాప్రదర్శనతో 28 న ముగుస్తుంది అన్నారు. అప్పర్ భద్ర ప్రాజెక్ట్ కడితే రాయలసీమ ఏడారిగా మారుతుందన్నారు. రాయలసీమలో సాగునీరు, త్రాగునీరు కూడ ఉండదన్నారు. అన్ని పార్టీలు కలిసొచ్చి అప్పర్ భద్రను వ్యతిరేకిద్దామని వారన్నారు. ఈకార్యక్రమంలో రమేష్, స్వామీ గోపాల్, హరినాయుడు, బజారి తదితరులు పాల్గోన్నారు.

ఉపకరణాలు అందజేత

విశాలంధ్ర-నల్లచెరువు రూరల్: మండల కేంద్రములోని భవిత కేంద్రంలో నడవలేని విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా పంపిణీ చేసిన ఉపకరణాలు రెండు విల్ చైర్స్, ఒక రోలేటర్, వినికిడి యంత్రాలును మండల విద్యాధికారి తిరుపాల్ నాయక్ చేతులు మీదుగా అందించారు. యమ్.ఈ.వో మాట్లాడుతూ ఈ ఉపకరణాలు ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నరసింహుడు, వినయ్, విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

వాహనాలు వేలం

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: మండల సెబ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలను 24వ తేదీ ఉదయం 10 గంటలకు స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎదుట వేలం వేయనున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. వాహనాలు వేలం పాటలు పాల్గొనేవారు ముందుగా వేయి రూపాయలు ధరావత్తు చెల్లించ రసీదు పొందాలన్నారు.

ఉగాది లోపు ఇళ్లను నిర్మించుకోవాలి..

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ప్రభుత్వం ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు ప్రస్తుతం లబ్ధి పొందిన లబ్ధిదారులు అందరూ కూడా ఉగాది లోపు తమ ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని హౌసింగ్ ఏఈ బాలాజీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం 16వ వార్డు సచివాలయంలో కౌన్సిలర్ కేత లోకేశ్వర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రస్తుతం ఇంటి పట్టాలు పొందిన వారు పూర్తిగా ఇంటి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, ఇంతవరకు ఇంటి నిర్మాణం చేపట్టని వారు కూడా తప్పనిసరి పరిస్థితుల్లో పూర్తి చేయాలని తెలిపారు. ఇప్పటివరకు పట్టణంలో 1543 ఇల్లు ఉగాది లోపు చేయవలసి ఉండగా, ప్రస్తుతం 262 మంది ఇళ్లను నిర్మించుకున్నారని తెలిపారు.

రోడ్డు ప్రమాదాలు నివారణకు చర్యలు

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని కియా ఇండస్ట్రియల్ ఏరియాలో జాతీయ రహదారి 44 మీద రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలు బ్లాక్ స్పాట్ గా గుర్తించి అక్కడ ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన రోడ్డు ఇంజినీరింగ్ కరెక్షన్స్ అంటే హెచ్చరిక బోర్డులు రోడ్డుకి ఇరువైపుల, రంబుల్ స్ట్రిప్స్, రేడియం స్టడ్స్, లైటింగ్, సోలార్ బ్లింకర్స్, స్టాపర్స్ బోర్డ్స్, రోడ్డుకు ఇరువైపుల రేడియం స్టికర్స్, జీబ్రా క్రాసింగ్ పెయింట్స్ మొదలగునవి ఏర్పాటు చేయాలని జాతీయ రహదారి అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, పెనుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ మరియు కియా ఇండస్ట్రియల్ ఏరియా పోలీస్ స్టేషన్ ఎస్సై వెంకట రమణ, సిబ్బంది పాల్గొని ప్రపోజల్స్ పంపించడం జరిగిందనీ అధికారులు తెలిపారు.

వైసీపీ నాయకులు అధికారమదంతో వ్యవహరిస్తున్నారు

బాధితుడికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం

టీడీపీ ఇంఛార్జి కందికుంట వెంకట ప్రసాద్

విశాలాంధ్ర-కదిరి: వైసీపీ చెందిన నాయకులు అధికార మదంతో వ్యవహరి స్తున్నారని కదిరి టిడిపి ఇంచార్జీ కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు.గురువారం ఆయన రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద టిడిపి నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.తలుపుల మండలం కుర్లి గ్రామంలో వెనక బడిన కులానికి చెందిన కుటుంబంపై వైసీపి నాయకులు రాళ్ల దాడి చేసి పశువులను,అద్దె ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకొని వారి కుటుంబాన్ని ఊరు వదిలి వెళ్లి పోవాలని లేదంటే ప్రాణాలు తీస్తామంటూ సభ్య సమాజం తలించుకునేలా వ్యవహరించిన వైసీపి నాయకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఏడు నెలల నిండు గర్భిణి స్త్రీ తో పాటు వారి కుటుంబాన్ని ఊరు బహిష్కరణ చేయడాన్ని ఆయన ఖండించారు.నిన్నటి దినం సజ్జల రామ కృష్ణ రెడ్డి టిడిపి నాయకులు పైత్యంతో మాట్లాడుతున్నారని అనడాన్ని గుర్తు చేస్తూ పైత్యం ఎక్కువైంది టిడిపి వారికి కాదని వైకాపా నాయకులు పైత్యం, అధికార మదంతో భూ దందాలు చేస్తూ ప్రభుత్వ అధికారులను బెదిరింపులకు గురి చేస్తూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్నారని తెలిపారు.కుర్లి ఎక్కడో తాడేపల్లి,గన్నవరంలో లేదని ముఖ్యమంత్రి ఊరికి కూత వేటు దూరంలో (14.కి మీ)దూరంలో ఉందని,బుదవారం రాత్రి ఈసంఘటన జరిగితే ఇంతవరకు పోలీస్ సిబ్బంది అక్కడ ఏమి జరిగిందన్న విషయం తెల్సుకోకుండా వైసీపి నాయకులకు వత్తాసు పలుకుతూ ఉండడాన్ని అయన ఖండించారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో టిడిపి అధ్వర్యంలో భాదిత కుటుంభానికి న్యాయం జరిగే వరకు టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళ నాయకురాలు పర్వీన్ భాను,రమణమ్మ,రాజశేఖర్ బాబు, డైమండ్ ఇర్ఫాన్,సులేమాన్, బాబా, షా మీర్ పెద్ద ఎత్తున టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పప్పుశెనగకు మద్దతు ధర రూ.5335

విశాలాంధ్ర-రొద్దం: మండల వ్యవసాయ అధికారి నివేదిత మాట్లాడుతూ ప్రభుత్వం పప్పు సెనగలు పండించిన రైతులకు ప్రభుత్వం క్వింటాలకు 5,335 రూపాయలు మద్దతు ధర కల్పించిందని, మండల రైతుల సద్వినియోగం చేసుకోవాలని పత్రికా ప్రకటన మూలంగా తెలిపారు. ఇదే సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ క్రాప్ బుకింగ్ చేసుకొని, రైతు భరోసా కేంద్రంలో నమోదయ ఉండి సీఎం, ఏపీపీ నమోదు చేయించుకున్న వారి నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతు సద్విని చేసుకోవాలని తెలియజేశారు.

గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోని మరూకుంటపల్లి గ్రామంలో వైసీపీ నాయకుడు రామిరెడ్డి నూతన గృహప్రవేశం కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే డి. శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన రామన్న, రామ్మోహన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద ఉన్నారు. వారిని పరామర్శించి ప్రమాదానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయత్రి, వైసీపీ నాయకులు రెడ్డప్ప రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, రామచంద్ర, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ గుండెల్లో ధైర్యం నింపుదాం

విశాలాంధ్ర-బత్తలపల్లి: ప్రజల కోసం పాదయాత్ర చేస్తుంటే లోకేష్ ను పోలీసులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ధర్మవరం నియోజకవర్గం తెదేపా బాధ్యుడు పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. జిల్లాలోకి లోకేష్ పాదయాత్ర జయప్రదం చ్యెలని కోరుతూ మండలంలోని సంజీవపురం, గంటాపురం, అప్రాచెర్వు, బత్తలపల్లి గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి కోసం లోకేష్, చంద్రబాబునాయుడు నిరంతరం ఆలోచిస్తున్నారన్నారు. కల్లిబల్లి మాటలు చెప్పి అధికారం చేపట్టిన జగన్ రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ లోకేష్ ను ఆశీర్వదించాలని కోరారు. మండల కన్వీనర్ నారాయణరెడ్డి, రాష్ట్ర కుమ్మర సంఘం సాధికార కన్వీనర్ మదనాపు పోతులయ్య, నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు చల్లా శ్రీనివాసులు, గంటాపురం జగ్గు, నెట్టెం అశోక్, కంచర్ల సుధీర్, నాగభూషణ, బొమ్మినేని శ్రీరాములు, జొన్నలగడ్డ రంగా, రవి తదితరులు పాల్గొన్నారు.

ఈడిగలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలోని మార్కెట్ యార్డులో గురువారం ఘనగిరి ఈడిగ సంక్షేమ సంఘం మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఈడిగ కుల పెద్దలు, మాజీ జెడ్పిటిసి చిన్నప్పయ్య, గిరిధర్ గౌడ్, నీళ్ల రమణ, వెంకటరమణ లు అథితులుగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి గిరిధర్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈడిగ కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈడిగ కులస్తుల పిల్లలు ఉన్నత చదువులు చదివించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని పలువురు పిలుపునిచ్చారు. ఐక్యమత్యంతో ఉండి మన సమస్యల పరిష్కారానికి పోరాటాల చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు కుల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ రాజకీయ పార్టీలో ఉన్న కులాన్ని అభివృద్ధి చేయడం కోసం పాటుపడాలన్నారు. పెనుకొండ మండల కమిటీ ఏర్పాటు చేయడం శుభ పరిమాణం అన్నారు. ప్రతి ఒక్కరూ కులాన్ని అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ, ప్రకాష్ గౌడ్, గోపి గౌడ్, మారుతి గౌడ్, శ్రీరాములు, అశ్వర్థప్ప,హరి, అశోక్,పార్థసారథి, సత్తి, మంజు, నాగరాజు, యల్లప్ప, సాయి, అంజనగౌడ్, రామచంద్ర, ఈడిగ కులస్తులు పాల్గొన్నారు.

ఘనంగా త్రిమూర్తి శివ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల ఈశ్వరీయ విశ్వ విద్యాలయంలో గురువారం సాయంత్రం త్రిమూర్తి శివ 87వ జయంతి వేడుకలు ఈశ్వరయ్య విద్యార్థుల నడుమ నిర్వాహకురాలు రాధక్క ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల జెండా ఆవిష్కరణ గావించారు. అనంతరం నిర్వాహకురాలు రాధక్క మాట్లాడుతూ.. శివ పరమాత్మ సత్యమైన పరిచయమని, మహాశివరాత్రి ప్రాముఖ్యతను తెలుపుతుందని, మనసు బుద్ధి ద్వారా పరమాత్మతో అనుసంధానం కావడమే రాజయోగం అవుతుందని మహాశివరాత్రి అనేది స్వర్ణోదయానికి శుభసంకేతం ఉపవాసం అనేది ఏమాత్రం తినకుండా ఉండాలని జాగరణ అనగా నిద్ర మేల్కోవడం కాకుండా జాగృతిగా భగవంతుని దగ్గర కావాలని ఆత్మకు వినాశనం లేదని కేవలం దేహముకు మాత్రమే వినాశము కలదని మనం పెట్టుకొనే టిలకమున్నచోటే ప్రాణం ఉంటుందని, విశ్వంలో జనానికి దేహానికి తండ్రి శివ అని, ఆత్మ పరమాత్మ యోగం జోడించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉడుముల రామచంద్ర, పళ్లెం వేణుగోపాల్, మనోహర్ గుప్తా, ధనుంజయ, సుధాకర్, శ్రీనివాసులతోపాటు ఈశ్వరయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణ పరిధిలోని తొమ్మిదవ వార్డ్ చెన్నూరుకు చెందిన వీరారెడ్డి కుమారుడు పవన్ కుమార్ రెడ్డి గత మూడు రోజులుగా కనిపించడం లేదని, ఆచూకీ తెలపాలని గురువారం విలేకరులతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కుమార్ రెడ్డి మండల పరిధిలోని నాగులూరు వద్దగల పిసిఎంఆర్ లో పదవ తరగతి చదువుతున్నాడని ఈనెల 20వ తేదీన పాఠశాలకు వెళతానని చెప్పి సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో తెలిసిన, తెలియని చోట్లతోపాటు బంధుమిత్రుల ఇళ్ల వద్ద కూడా వెతికిన ప్రయోజనం లేదని వారు బాధను వ్యక్తం చేశారు. తదుపరి అదే రోజు పాఠశాలకు వెళ్ళగా అక్కడికి కూడా రాలేదని సమాచారం అందడంతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ సుబ్రహ్మణ్యం తండ్రి ఫ్రియాతి మేరకు విద్యార్థి అదృశ్యం కింద కేసు నమోదు చేసుకొని గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఎవరికైనా ఆచూకీ తెలిసిన యెడల సీఐ సుబ్రహ్మణ్యం సెల్ నెంబర్::9440796831 లేదా 8125959981 కు సమాచారం అందించాలని వారు కోరారు.

ప్రమాద బీమా అందజేత

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల పరిధిలోని మారాల గ్రామానికి చెందిన పాత్రికేయుడు ఆదినారాయణ రెడ్డి 2022 సంవత్సరంలో చిత్తూరు జిల్లా భాకరాపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో మరణించగా అతని కుటుంబ సభ్యులకు వైయస్సార్ బీమా పథకాన్ని అందజేశారు. గురువారం ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ద్వారా ఆదినారాయణ రెడ్డి భార్య గౌతమికి 2 లక్షల రూపాయల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబంలో ప్రమాదవశాస్తూ మరణించిన వ్యక్తికి వైయస్సార్ ప్రమాద బీమా పథకం ద్వారా కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మారాల సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి, కన్వీనర్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: రామగిరి మండలం కొండాపురం టిడిపి కార్యకర్త గొల్ల బొమ్మయ్యకు రామగిరి మండల తెలుగు యువత ఆధ్వర్యంలో గురువారం రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. బొమ్మయ్య తెలుగుదేశం పార్టీ లో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ ఉండేవాడు, అయితే ఇటీవల ఆయన ఓ ప్రమాదంలో గాయపడి చెయ్యి పోగొట్టుకున్నాడు. ఆర్థిక ఇబ్బందుల తో తీవ్రంగా ఇబ్బంది పడుతూ ఉన్నారు. స్థానిక నాయకులు ఈ విషయాన్ని మాజీ మంత్రి పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సున్నితమ్మ చొరవ తీసుకొని బాధితుడికి ఆర్థిక సాయం అందజేయాలని రామగిరి మండల తెలుగు యువత నాయకులను ఆదేశించారు. మండల తెలుగు యువత ఆధ్వర్యంలో పావగడ హెల్ప్ సొసైటీ అధ్యక్షులు మానం శశికిరణ్ హెల్ప్ సొసైటీ ట్రస్టు తరఫున పదివేల రూపాయలు బాధితుడు గొల్ల బొమ్మయ్య కు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్ , సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, తెలుగు యువత మండల అధ్యక్షులు ఎల్ శ్రీధర్ నాయుడు, నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పోతన్న, ఓబుళ పతి, రామాంజనేయరెడ్డి, రమేషు, రవిచంద్ర, డి పి బాబు పాల్గొన్నారు.

చేపల వేలంలో ఆదాయం

విశాలాంధ్ర - అగళి : ఇనగలూరు గ్రామ పంచాయతీ పరిధిలోనీ ఇనగలూరు చెరువు లో చేపలు పెంపకానికి విక్రయించడానికి గురువారం వేలం పాట నిర్వహించారు. స్థానిక సర్పంచ్ మంజుల నటరాజ్ అధ్యక్షతన మండల విస్తరణ అధికారి పద్మావతి ఆధ్వర్యంలో బహిరంగ వేలం వేయగా కోడిపల్లి కామరాజు 35,000 వేల రూపాయలకు వేలం పాటపడి దక్కించుకొన్నారు. దీంతో పంచాయతీ కి 35వేల రూపాయలు ఆదాయం సమకూరినట్లు పంచాయతీ కార్యదర్శి ఫణిరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫణిరాజు, గ్రామ సచివాలయ సిబ్బంది జాన్ పాల్, గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక చేనేత కార్మికుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని రామ్ నగర్లో మరో చేనేత కార్మికుడు పూజారి రాము (32) అప్పుల ఊబికి గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి... మృతుడు పూజారి రాముతో పాటు భార్య పద్మావతి చేనేత వృత్తిని నమ్ముకుని కొన్ని సంవత్సరాలుగా జీవనం కొనసాగిస్తున్నారు. మృతుడు సంధ్యా రాఘవ మగ్గాల బిల్డింగులు అద్దెకు ఉంటూ కూలి మగ్గం చేస్తూ ఉండేవాడు. ముడి సరుకు ధరలు పెరగడం, కరోనా సమయంలో జీవనం కష్టతరం కావడం వలన కుటుంబ పోషణ చాలా భారమైనది. నేసిన చీరలకు గిట్టుబాటు ధర రాకపోవడంతో కుటుంబ పోషణ చదువుల నిమిత్తం దాదాపు 5 లక్షల వరకు అప్పులు చేయడం జరిగింది. ఈ క్రమంలో అప్పుల వాళ్ళ ఒత్తిడి అధికం కావడంతో, అప్పులు ఎలా తీర్చాలో అని మనోవేదనకు గురయ్యాడు. ఈ నేపథ్యంలో గురువారం తెల్లవారుజామున ఇంటిలో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు స్థానికులు, హుటాహుటిన ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యులు పరీక్షించిన తర్వాత మృతి చెందినట్లు వారు ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న టూ టౌన్ పోలీసులు భార్య పద్మావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు అభినయ్, ప్రేమ్ అభిజితులు ఉన్నారు. ప్రభుత్వమే ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని బంధువులు స్థానికులు కోరుతున్నారు.

కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ, సిపిఎం నాయకులు... చేనేత కార్మికుడు మృతి చెందిన విషయాన్ని ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింక చలపతి-సిపిఐ, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోలా రామాంజనేయులు, సిపిఎం నాయకులు పెద్దన్న, ఎన్హెచ్ భాష, ఆదినారాయణ, సిపిఐ నాయకులు వెంకటస్వామి, భుజంగం తదితరులు పరామర్శించి, ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు అధికమయ్యాయని, వీటికి గల కారణం ప్రైవేట్ వ్యక్తుల నుండి చేనేత కార్మికుల అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి వాటిని తీర్చలేక చివరకు బలవన మరణాలకు పాల్పడం బాధాకరమన్నారు. కరోనా సమయంలో చేనేత కార్మికులు పూర్తిగా నష్టపోయారని నేటికీ కూడా ముడి పట్టు సరుకులు ధరలు అధికం కావడం దారుణం అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలని వారు తెలిపారు. అంతేకాకుండా ఇప్పటివరకు ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలను వెనువెంటనే ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆర్థికసాయం అందజేత

పట్టణంలోని రామ్ నగర్ లో అప్పుల బాధతో పూజారి రాము అనే చేనేత కార్మికుడు గురువారం మృతి చెందడంతో, సమాచారం అందుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం తెలిపారు. అనంతరం తనవంతుగా ఆ కుటుంబానికి భార్య పద్మావతికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తదుపరి వారు మాట్లాడుతూ కరోనా సమయములో చేనేత కార్మికులు ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారని, ఇప్పటికీ కూడా నేసిన చీరకు గిట్టుబాటు ధర లేకపోవడం, ముడి పట్టు సరుకులు అధిక ధరలతో ఉండడం ఒక కారణమైతే, కుటుంబ పోషణ కోసం, పిల్లల చదువుకొరకు అనేక అప్పులు చేయడం బాధాకరమన్నారు. అప్పుల బాధ ఒత్తిళ్లు తాళలేక మృతి చెందడం శోచనీయమన్నారు. వెంటనే ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు తెలియజేశారు.

బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - అగళి : మండల పరిషత్ ఇంచార్జ్ ఎంపిడిఓ గా నరేంద్రకుమార్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. నరేంద్రకుమార్ హిందూపురం మండలపరిషత్ కార్యాలయం లో రెగ్యులర్ ఎంపిడిఓ గా విధులు నిర్వహిస్తున్నారు. అగళి మండల పరిషత్ కార్యాలయానికి ఇంచార్జ్ ఎంపిడిఓ గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ ఇంచార్జ్ ఎంపిడిఓ గా పనిచేస్తున్న శ్రీనివాస్ రావు పరిపాలన అధికారిగా కొనసాగనున్నారు. ఈసందర్బంగా బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఓ నరేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో వుంటూ మండల సమస్యల పరస్కారానికి తన వంతుగా కృషి చేస్తామని తెలిపారు.ఈసందర్బంగా పదవి బాధ్యతలు చేపట్టిన నూతన ఎంపిడిఓ నరేంద్రకుమార్ ని ఇంచార్జ్ ఎంపిడిఓగా పనిచేసిన పరిపాలన అధికారిని శ్రీనివాస్ రావును మండలపరిషత్ సీనియర్ అసిస్టెంట్ రహమాన్, ఈ ఓ ఆర్ డి పద్మావతి, జూనియర్ అసిస్టెంట్ అమృత, పంచాయతీ కార్యదర్శులు వేణుగోపాల్, ఫణిరాజు సన్మానించారు.